प्रेस प्रकाशनी PRESS RELEASE

भारतीय रिज़र्व बैंक
RESERVE BANK OF INDIA

वेबसाइट : www.rbi.org.in/hindi
Website : www.rbi.org.in
ई-मेल/email : helpdoc@rbi.org.in

संचार विभाग, केंद्रीय कार्यालय, शहीद भगत सिंह मार्ग, फोर्ट, मुंबई-400001
Department of Communication, Central Office, Shahid Bhagat Singh Marg, Fort, Mumbai-400001 फोन/Phone: 022- 22660502

October 19,2023

**పీపుల్స్ సహకార బ్యాంక్ లిమిటెడ్, ధోల్కా, గుజరాత్ వారిపై భారతీయ రిజర్వ్ బ్యాంక్ నగదు జరిమానా విధింపు**

“డైరెక్టర్లకు, బంధువులకు, వారికి ప్రమేయం ఉన్న వ్యాపార సంస్థలకు/స్థాపనలకు ఋణాలు మరియు అడ్వాన్సులకు” మరియు “సహకార బ్యాంకులు-నిల్వలపై వడ్డీ రేట్ల”కు సంబంధించి ఆర్బీఐ రూపొందించిన మార్గనిర్దేశాలను అనుసరించకపోవడం వలన రిజర్వ్ బ్యాంక్ తనకు బ్యాంకింగ్ నియంత్రణ చట్టం -1949 లోని సెక్షన్ 47A (1)(C) తో పాటు 46 (4)(I) మరియు సెక్షన్ 56 ల ద్వారా సంక్రమించిన అధికారం ఆధారంగా సెప్టెంబర్ 18, 2023 తేదీన జారీ చేసిన ఒక ఉత్తర్వు ద్వారా పీపుల్స్ సహకార బ్యాంక్ లిమిటెడ్, ధోల్కా, గుజరాత్ (బ్యాంక్) వారి పై ₹3 లక్షలు (మూడు లక్షల రూపాయలు మాత్రమే) నగదు జరిమానా విధించడమైనది.

ఇట్టి చర్య బ్యాంక్ నిర్దిష్ట నిబంధనలను పాటించడంలో లోపాలకు గాను తీసుకున్న చర్య మాత్రమే, ఇది ఆ బ్యాంక్ తన ఖాతాదారులతో నెరిపిన ఎటువంటి ఇతర లావాదేవిలతో గానీ, ఒప్పందాల చెల్లుబాటు విషయాలకు గానీ ఉద్దేశించినది కాదు.

**నేపథ్యం:**

మార్చి 31, 2022 నాటికి బ్యాంక్ యొక్క ఆర్థిక స్థితికి సంబంధించి ఆర్బీఐ చట్టబద్ధమైన తనిఖీని నిర్వహించింది. ఈ పరిశీలన భాగంగా తనిఖీ నివేదిక, రిస్క్ అంచనా నివేదిక మరియు దానికి సంబంధించిన అన్ని ప్రత్యుత్తరాల సమగ్ర పరిశీలన ద్వారా వెల్లడైన అంశాలు (i) బ్యాంకు డైరెక్టర్లలో ఒకరి బంధువుకు ఋణ సౌకర్యం కల్పించబడింది,

మరియు (ii) బ్యాంకు వద్దనుండి కాల పరిమితి దాటిన టర్మ్ డిపాజిట్లపై మెచూరిటీ చెందిన సమయం నుండి తిరిగి చెల్లించే తేదీ వరకు వర్తించే వడ్డీని చెల్లించలేదు.

కావున ఆర్బీఐ రూపొందించిన విదివిధానాలను అనుసరించుటలో వైఫల్యం కారణంగా బ్యాంకు పై ఎందుకు జరిమానా విధించరాదో వివరణ ఇవ్వవలసిందిగా నోటీసు జారీచేయడమైనది.

భారతీయ రిజర్వ్ బ్యాంకు నోటీసుకు బ్యాంకు వారి వివరణ పరిశీలించిన తరువాత, మరియు బ్యాంకుతో సంప్రదింపుల్లో భాగంగా వారి మౌఖిక వివరణ పరిగణించిన పిమ్మట, లోగడ పేర్కొన్న నిర్దిష్ట నిబంధనలను అనుసరించుటలో లోపాలకు గాను ఆర్బీఐ విధించిన నగదు జరిమానా సరియైనది, సహేతుకమైనదిగా నిర్ధారించడమైనది.

**(యోగేష్ దయాళ్)**

**ముఖ్య నిర్వహణ అధికారి**

**పత్రికా విడుదల: 2023-2024/1143**